# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్
బుధవారం 2 ఏప్రిల్ 2025 పేజీలు 8


## అవన్నీ ఓల్డ్ పిక్స్.. ఒక్క జంతువైనా చనిపోయినట్లు నిరూపించండి




హైదరాబాద్ పెన్ పవర్: గచ్చిబౌలి భూముల వివాదంపై బీఆర్ఎస్ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి ఉన్న పదేళ్లు 400 ఎకరాల అంశాన్ని ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించిన మంత్రి.. చీకటి ఒప్పందంలో భాగంగా వాళ్లకు చెందిన సంస్థలకు

- మిగతా 2లో...



హెచ్‌సియులో పరుగులు తీస్తూ గాయానికి గురై మృతిచెందిన జింక..

# హెచ్‌సియు భూముల విక్రయాన్ని.. నిలిపివేయాలి




- భూముల రక్షణకు పోరాడుతున్న విద్యార్థుల అరెస్టులు అప్రజాస్వామికం..
- కుత్బుల్లాపూర్ సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్..



సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్..

**హైదరాబాద్, పెన్ పవర్, ఏప్రిల్ 1:** హెచ్‌సియు భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలని, యూనివర్సిటీ భూముల రక్షణకు పోరాడుతున్న వామ పక్ష విద్యార్థి సంఘాల నాయకులను, సిపిఎం కార్యకర్తల అక్రమ అరెస్టులను ఖండించాలని, సిపిఎం కుతుబుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు..

-2లో



హెచ్‌సియు భూములను చదును చేస్తున్న బుల్డోజర్‌లు, డ్రోన్ దృశ్యం..

- హెచ్‌సియు విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులపై పోలీసుల నిర్భంధం తగదు..
- రాష్ట్ర వ్యాప్తంగా మద్దతుగా ధర్నాకు వెళ్తున్న సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులు..
- 400 ఎకరాల హెచ్‌సియు భూముల విక్రయాలను వెంటనే విరమించుకోవాలి..
- విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం.. నిర్భంధించడం బాధాకరం..?
- రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను,సిపిఎం నాయకులను వెంటనే విడుదల చేయాలి..
- 400 ఎకరాల్లో కారడవిని తలపించే బయోడైవర్సిటీలో బుల్డోజర్‌ల వీరంగం..
- రాత్రిపూట యూనివర్సిటీలోకి ప్రవేశించిన బుల్డోజర్‌ల శబ్దాలకు నెమళ్ళ ఆర్తనాదం..

## ఏఐటియుసి-సిఐటియు ఆధ్వర్యంలో.. చలివేంద్రం ఏర్పాటు..

**జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ డి.శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు..**

- ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్, సిఐటియు మండల కార్యదర్శి లక్ష్మణ్..
- జీడిమెట్ల, నర్సాపూర్ రహదారిలో పాదచారుల దాహం తీర్చే చలివేంద్రం..
- హమాలీ కార్మికులు గత పదేళ్ళుగా సమ్మర్ లో ఈ కార్యక్రమం ఏర్పాటు..
- కార్మికులని అభినందించిన జీడిమెట్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్..

-3 లో







చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జీడిమెట్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, కీలుకాని లక్ష్మణ్,

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి

- 400 ఎకరాల భూమిపై ప్రభుత్వం, హెచ్‌సీయూ మధ్య వివాదం
- అందుబాటులో ఉన్న మంత్రులతో ముఖ్యమంత్రి సమావేశం
- తాజా పరిస్థితులపై ఆరా తీసిన ముఖ్యమంత్రి



హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని భూముల వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో చర్చించారు. సుమారు 400 ఎకరాల భూములను పరిరక్షించాలని ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాలు, హెచ్‌సీయూ విద్యార్థులు నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశానికి అందుబాటులో ఉన్న మంత్రులు హాజరయ్యారు. వారి నుంచి ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,

-3 లో

# హెచ్‌సియు భూముల విక్రయాన్ని.. నిలిపివేయాలి



రాత్రివేళ యూనివర్సిటీలోకి బుల్డోజర్ల ప్రవేశం..



బుల్డోజర్ల శబ్దాలకు, జింకల పరుగులు,

- మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై, ఎస్ఎఫ్ఐవిద్యార్థి యూనియన్ నాయకుల మీద, సిపిఎం నాయకులపై పోలీసుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మంగళవారం షాపూర్ నగర్ సిపిఎం కార్యాలయం నుండి పత్రికా ప్రకటనలో తెలిపారు.. హెచ్‌సియు భూముల అమ్మకాలకు వ్యతిరేకంగా, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ గేటు ముందు మంగళవారం నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా, సిపిఎం పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని కీలుకాని లక్ష్మణ్ ఖండించారు..

## కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధ ధోరణితో వ్యవహరిస్తుంది..

అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ఈ హెచ్‌సియు భూముల అమ్మకాలను వ్యతిరేకించాలని కీలుకాని లక్ష్మణ్ కోరారు.. గత కొన్ని రోజులుగా పోలీసులు సిపిఎం పార్టీ కార్యకర్తలు, నాయకులే లక్ష్యంగా, అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా పోరాటాలు, నాయకులపై నిర్బంధం పెరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని, ఇప్పుడు అధికారం చేపట్టాక..! గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలనే, ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని ఆరోపించారు.. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వ విరమించుకోవాలని డిమాండ్ చేశారు..

## హెచ్‌సియు బయోడైవర్సిటీలో జంతువులు, పక్షుల ఆర్తనాదం..

హెచ్‌సియు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంపై, ధర్నాలు, విమర్శలు, వస్తుండగా..! మరోవైపు బుల్డోజర్‌లు మూకుమ్మడిగా రాత్రివేళలో యూనివర్సిటీలోకి ప్రవేశించి చదును చేస్తుండటంతో..! మూగజీవులు, పక్షుల ఆర్తనాదాలు పలువురిని కలిచివేస్తుంది.. సుమారు 237 రకాల పక్షిజాతులు.. జింకలు, వివిధ రకాల అడవి జంతువులు, జాతీయ పక్షి నెమళ్ళ ఆర్తనాదాలు ఒకవైపు, బుల్డోజర్‌ల, శబ్దాలతో అతలా కుతలం అవుతున్నాయని సోషల్ మీడియాలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. యూనివర్సిటీ నుండి తీస్తున్న డ్రోన్‌లతో తీసిన దృశ్యాలు వీక్షకులను ఆవేదనకు గురి చేస్తున్నాయి.. జింకల పరుగులు.. హెచ్‌సియులో ఓజింక గాయాలపాలై మృతిచెందినట్లు సంబంధిత అధికారులు గుర్తించారు..

## విద్యా వ్యవస్థను రూపుమాపే విధంగా ప్రభుత్వ చర్యలు..

విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థలను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని సిపిఎం నాయకుడు కీలుకాని లక్ష్మణ్ అన్నారు.. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని ఆయన విమర్శించారు..

# అవన్నీ ఓల్డ్ పిక్స్.. ఒక్క జంతువైనా చనిపోయినట్లు నిరూపించండి

- మొదటి పేజీ తరువాయి

కట్టబెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కంచె గచ్చిబౌలి భూముల అంశం వివాదస్పదంగా మారడంతో సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం (ఏప్రిల్ 1) మంత్రులు, అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ మీటింగ్?లో గచ్చిబౌలి భూముల వివాదం గురించి చర్చించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే.. ఇందులో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూమి లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలోనే ప్రభుత్వం, వర్శిటీ మధ్య భూ మార్పిడి ఒప్పందం జరిగిందని వివరణ ఇచ్చారు. 400 ఎకరాల ల్యాండ్ కేసు మేం కోర్టులో గెలిచామని.. దీనిని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని విమర్శించారు.

భూములు చదును చేస్తుంటే పర్యావరణానికి ప్రమాదమని దుష్ప్రచారం చేస్తున్నారు.. మూగ జీవాలు చనిపోయాయని సోషల్ మీడియాలో పాత ఫొటోలు సర్క్యూలేట్ చేస్తున్నారు. ఈ కుట్ర వెనక బీఆర్ఎస్ నేతలే ఉన్నారని సంచలన ఆరోపణలు చేశారు. విద్యార్థుల ముసుగులో అధికారులపై దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క జంతువు అయిన చనిపోయినట్లు రుజువు చేయండని సవాల్ విసిరారు. పర్యావరణానికి, మూగ జీవాలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా భూమి చదును పనులు చేస్తున్నామని పేర్కొన్నారు.

ప్రతిపక్షాలది గుడ్డకాల్చి మీద వేసే ప్రయత్నం తప్ప.. మరొకటి కాదని విమర్శించారు. అసలు హెచ్?సీయూ భూములకు ఇప్పటి వరకు ల్యాండ్ టైటిల్ లేదని.. మేం ఇప్పుడు వర్శిటీ భూములకు టైటిల్ ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. మంచి పని చేసే విషయంలో ప్రతిపక్షాలు ఎంత అడ్డు తగిలినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. సెంట్రల్ యూనివర్శిటీని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ చీకటి బంధం మరోసారి రుజువైందని విమర్శించారు.

# ఏఐటీయుసి-సిఐటియు ఆధ్వర్యంలో..

# చలివేంద్రం ఏర్పాటు..

## జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ డి.శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు..




- ఏఐటీయుసి రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్, సిఐటియు మండల కార్యదర్శి లక్ష్మణ్..
- జీడిమెట్ల, నర్సాపూర్ రహదారిలో పాదచారుల దాహం తీర్చే చలివేంద్రం..
- హమాలీ కార్మికులు గత పదేళ్ళుగా సమ్మర్ లో ఈ కార్యక్రమం ఏర్పాటు..
- కార్మికులని అభినందించిన జీడిమెట్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్..

**జీడిమెట్ల, పెన్ పవర్, ఏప్రిల్ 1:** పారిశ్రామిక హమాలి యూనియన్‌లు ఏఐటియుసి సిఐటియు ఆధ్వర్యంలో జీడిమెట్ల హమాలీ అడ్డాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని, ముఖ్య అతిథిగా హాజరైన జీడిమెట్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీనివాస్ ప్రారంభించారు.. ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎండాకాలంలో పాదచారులకు, వాహనదారులకు, దాహాన్ని తీర్చేందుకు హమాలీ కార్మికుల సేవలు అభిందనీయమని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ కొనియాడారు.. వారు సంపాదించిన కొద్దిలో సామాజిక సేవా దృక్పథంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు.. ఇలాంటి కార్మికులు పలువురికి ఆదర్శంగా నిలుస్తారని కొనియాడారు.. ఈ కార్మికుల సేవలతోమరో పది మంది ఇలాండి సేవాకార్యక్రమాలు నిర్వహించాలని జీడిమెట్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ సూచించారు..




చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జీడిమెట్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, కీలుకాని లక్ష్మణ్,



### ఏఐటియుసి-సిఐటియు నాయకులు హాజరు..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పారిశ్రామిక ప్రాంతా హమాలీ వర్కర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన చలివేంద్రం కార్యక్రమానికి, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.. వారు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో హమాలీ పనులు చేస్తూ జీవనం గడుపుతూ జీడిమెట్ల నర్సాపూర్ ప్రధాన రహదారిపై గత పదేళ్ళుగా చలివేంద్రం ఏర్పాటు చేసి, పాదచారుల దాహాన్ని తీరుస్తూ, సామాజిక సేవలో భాగస్వామ్యం అవుతున్న హమాలి కార్మికులందరికీ పేరు పేరునా అభినందనలు తెలియజేశారు.. రానున్న కాలంలో జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ తెలిపిన ప్రకారం, మరిన్ని సామాజిక, సేవ, కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు స్వామి సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ దేవదానం ఏఐటియుసి సిఐటియు, నాయకులు శ్రీనివాస్ అంజయ్య, హమాలీ సంఘం నాయకులు కే శీను, నరసింహారెడ్డి కరుణాకర్, మహేష్ మల్లారెడ్డి, శేఖర్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు..

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి

- మొదటి పేజి తరువాయి

మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, కంచ గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిల్ దాఖలైంది. ఈ ప్రాంతాన్ని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వన ఫౌండేషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిని అత్యవసరంగా విచారణకు స్వీకరించాలని ఫౌండేషన్ తరఫు న్యాయవాది కోర్టును కోరారు. రేపు విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది.

## గచ్చిబౌలి భూవివాదంపై బీఆర్ఎస్, బీజేపీవి డ్రామాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** గచ్చిబౌలి భూవివాదంపై బీఆర్ఎస్, బీజేపీ డ్రామాలు ఆడుతున్నాయని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ విమర్శించారు. హెచ్?సీయూ భూముల వివాదంపై మంగళవారం (ఏప్రిల్ 1) గాంధీభవన్?లో ఆయన మీడియాతో మాట్లాడారు. హెచ్?సీయూ నుంచి ప్రభుత్వానికి భూబదలాయింపుపై ఒప్పందాలు క్లారిటీగా ఉన్నాయని పేర్కొన్నారు. 400 ఎకరాల భూమిపై 2004లో ప్రభుత్వం, హెచ్?సీయూ మధ్య ఒప్పందం జరిగిందని.. వర్శిటీ, ప్రభుత్వం పరస్పర భూమార్పిడికి అంగీకరించాయని తెలిపారు. గత వైస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం గచ్చిబౌలి భూముల కోసం పోరాడిందని చెప్పారు. హెచ్?సీయూ భూముల వివాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డ్రామాలు ఆడుతుంటే.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వంతపాడుతున్నారని మండిపడ్డారు. పర్యావరణమని, అటవీ జంతువులని పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని.. లేని పోని హడావిడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూముల విషయంలో ఎలాంటి కన్ఫ్యూజన్ లేదని.. అన్ని విషయాలు తెలిసి కూడా కావాలనే డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల హయాంలో తమ కుటుంబ సభ్యులకు, బంధువులకు అడ్డగోలుగా భూముల దోచి పెట్టారని ఆరోపించారు. గోపన్ పల్లిలో ఆక్రమణకు గురైన భూముల వివరాలు త్వరలోనే బయటకు వస్తాయని పేర్కొన్నారు. పదేళ్లలో కేటీఆర్ ఎన్నో భూములు కబ్జా చేసి అమ్ముకున్నారని ఆరోపించారు. సెంట్రల్ వర్శిటీ ఏర్పాటుకు భూములు ఇచ్చిన ఘనత ఇందిరా గాంధీది అని అన్నారు. హెచ్?సీయూ దగ్గర్లోని భూములు అమ్మేందుకు ప్రభుత్వం సిద్ధం కాగా.. ఇందుకు వ్యతిరేకంగా వర్శిటీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు.

# ఈ టీచర్ మహా కిలాడీ: పిల్లోడి తండ్రిని బ్లాక్ మెయిల్ చేసి.. లక్షలకు లక్షలు వసూలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐటీ రాజధాని బెంగుళూరులో ఈ మధ్య క్రైమ్స్ బాగా పెరిగిపోతున్నాయి. మోసాలు, హత్యలు, అత్యాచారాలు ఎక్కువైపోతున్నాయి. మొన్నా మా మధ్య ఓ సాఫ్ట్?వేర్ ఇంజనీర్ తన భార్యను చంపి సూట్ కేసులో కుక్కి పారిపోయిన విషయం మరువక ముందే.. తాజాగా మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ సారి మాత్రం ఓ కిలాడీ టీచర్ తన అందాల వలపుల వల విసిరి విద్యార్థి తండ్రిని బ్లాక్ మెయిల్ చేసింది. అక్రమ సంబంధం పెట్టుకుని.. ఆ తర్వాత తన వక్రబుద్ధి చూపించింది. వ్యక్తిగత ఫోటోలు లీక్ చేస్తానని బెదిరించి విద్యార్థి తండ్రి నుంచి లక్షలకు లక్షలు వసూల్ చేసింది. టీచర్ వేధింపులకు రోజు రోజుకు ఎక్కువైపోవడంతో భరించలేకపోయిన బాధితుడి పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు కిలాడీ టీచర్?ను అరెస్ట్ చేసి కటాకటాల్లోకి నెట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. గుజరాత్?కు చెందిన ఓ అనే వ్యాపారి తన భార్య ముగ్గురు పిల్లలతో కలిసి వెస్ట్ బెంగళూరు ఏరియాలో



నివసిస్తున్నాడు. ఈ క్రమంలోనే తన పిల్లలను ఇంటికి దగ్గర్లోని ఓ ప్రీ ప్రైమరీ స్కూల్లో జాయిన్ చేశాడు. అడ్మిషన్ ప్రక్రియ సమయంలో అతడికి శ్రీదేవి రుడాగి (25) అనే మహిళా టీచర్?తో పరిచయం ఏర్పడింది. ఇరువురు నెంబర్లు మార్చుకుని.. చాటింగ్, వీడియో కాల్స్ మాట్లాడటం ప్రారంభించారు. ఈ క్రమంలోనే పరిచయం కాస్తా అక్రమ సంబంధానికి దారి తీసింది. శ్రీదేవి, విద్యార్థి తండ్రి చెట్టాపట్టాలేసుకుని తిరిగారు. ఇక్కడ వరకు బానే ఉండగా.. ఆ తర్వాత టీచర్ శ్రీదేవి తనలోని మరో యాంగిల్ బయటపెట్టింది. విద్యార్థి తండ్రితో సన్నిహితంగా ఉన్నప్పుడు ఫోటోలు, వీడియోలు రికార్డ్ చేసింది. ఈ ఫోటోలు, వీడియోలు అడ్డు పెట్టుకుని అతడిని బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించింది. బాధితుడి నుంచి రూ.4 లక్షలు బలవంతంగా వసూలు చేసింది. ఆ తర్వాత జనవరిలో మరో రూ.15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. రోజు రోజుకు శ్రీదేవి వేధింపులు ఎక్కువ కావడంతో బాధితుడు తన కుటుంబాన్ని గుజరాత్‌కు మార్చాలని నిర్ణయించుకున్నాడు.

ఈ నేపథ్యంలో పిల్లల టీసీల కోసం స్కూల్?కు వెళ్లాడు. విషయం తెలుసుకున్న టీచర్ శ్రీదేవి మరో ఇద్దరితో కలిసి స్కూల్?కు వెళ్లి మరోసారి బెదిరింపులకు పాల్పడ్డారు. రూ.20 లక్షలకు ఇవ్వకపోతే మన ప్రైవేట్ ఫొటోలు, వీడియోలు మీ కుటుంబానికి పంపుతానని బెదిరించింది. దీంతో భయపడ్డ బాధితుడు 1.9 లక్షలు చెల్లించి.. మిగిలిన డబ్బులు తర్వాత ఇస్తానని చెప్పాడు. శ్రీదేవి వేధింపులు తీవ్రం కావడంతో భరించలేకపోయిన బాధితుడు ఇక చేసేదేమి లేక పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. కిలాడీ టీచర్ ఆట కట్టించారు. ఆమెతో పాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించారు.

# దుమ్ము రేపుతున్న రాయల్ ఎన్‌ఫీల్డ్.. ఏకంగా 10 లక్షల యూనిట్స్ సేల్, ఎందుకింత క్రేజ్..




**హైదరాబాద్ పెన్ పవర్:**మార్చి నెల ముగిసింది. దీంతో దేశంలోని ఆటో రంగంలో అమ్మకాలకు సంబంధించిన డేటా అందుబాటులోకి వచ్చింది. కొత్త కార్లు, బైక్స్ లాంచ్ కొనసాగిన వేళ అమ్మకాలు కూడా అంతే స్థాయిలో పెరగటం గమనార్హం. ఈ క్రమంలో టయోటా, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి కంపెనీలు సానుకూల అమ్మకాల ధోరణిని చూశాయి. కానీ టూవీలర్స్ కేటగిరీకి వస్తే ప్రముఖ ఆటో మేకర్ హీరో మోటార్స్ తన అమ్మకాల్లో క్షీణతను చూసింది. ప్రస్తుతం కొన్ని కంపెనీలు తమ మార్చి అమ్మకాల గణాంకాలను విడుదల చేశాయి. దీనిలో ముందుగా అందరినీ ఆకట్టుకుంటున్న అంశం రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాలే. గడచిన పూర్తి ఆర్థిక సంవత్సరంలో మొత్తం 10 లక్షల వాహనాలను విక్రయించినట్లు రాయల్ ఎన్‌ఫీల్డ్ నమోదు చేసింది. ఇప్పటి వరకు కంపెనీ ఒక ఆర్థిక సంవత్సరంలో నమోదు చేసిన అమ్మకాల్లో ఇదే అత్యధికం కావటం గమనార్హం. రాయల్ ఎన్ఫీల్డ్ తన 650%ఎు% పోర్ట్‌ఫోలియోను బహుళ మోటార్‌సైకిళ్లకు విస్తరించింది. తాజాగా క్లాసిక్ 650.. దాని షాట్‌గన్ 650 ఉపయోగించే ప్లాట్‌ఫామ్‌తో ఆధారపడింది. ప్రజల ఆదాయాలు పెరగటంతో పాటు యువత నుంచి పెరుగుతున్న డిమాండ్ భారీ అమ్మకాలకు దారితీసిందని తెలుస్తోంది.

ఇదే క్రమంలో ఈవీల విషయానికి వస్తే ఓలా ఎలక్ట్రిక్ మార్చి నెలలో ఏకంగా 23 వేల స్కూటర్లను విక్రయించినట్లు వెల్లడించింది. ఇక కియా సంస్థ కార్ల అమ్మకాల విషయంలో గత ఏడాది మార్చితో పోల్చితే 19 శాతం వృద్ధిని సాధించినట్లు ప్రకటించింది. అలాగే ఎంజీ తన మొత్తం విక్రయాల్లో ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య 85 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. అలాగే మహీంద్రా ఎస్ యూవీ అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 18 శాతం గ్రోత్ నమోదు చేశాయి. ఇదే సమయంలో ఆటో దిగ్గజం టయోటా తన అత్యధిక అమ్మకాలను మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో నమోదు చేసినట్లు వెల్లడించింది. కంపెనీ అమ్మకాల అంతకు ముందు ఆర్థిక సంవత్సరం కంటే 28 శాతం పెరిగాయని వెల్లడించటం గమనార్హం. అయితే మారుతీ సుజుకీ అమ్మకాల సంఖ్యలు మాత్రం మార్చిలో నిరాశకు గురిచేశాయి. ఈ ఏడాది మార్చిలో కేవలం 2 వేల 391 యూనిట్లను కంపెనీ విక్రయించగా 2024 మార్చిలో ఇవి 3వేల 612గా నమోదయ్యాయి. ఇదే సమయంలో సుజుకీ మోటార్ సైకిల్స్ సంస్థ గడచిన ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా 12 లక్షల 56 వేల 161 యూనిట్లను విక్రయించి ఆరోగ్యకరమైన పనితీరును కనబరిచింది. ఇదే క్రమంలో స్కోడా అమ్మకాలు మార్చిలో 7వేల 422 యూనిట్లుగా నమోదయ్యాయి. దీంతో స్కోడా నెలవారి అమ్మకాల విషయంలో మార్చిలో తన అత్యధికాన్ని చూసింది. లగ్జరీ కార్ల విక్రయదారు అయిన ఆడీ కూడా మార్చిలో 1223 యూనిట్లను అమ్మి గత ఏడాది ఇదే కాలంతో పోల్చినప్పుడు 17 శాతం వృద్ధితో ఉన్నట్లు వెల్లడించింది.

# డెలివరీ బాయ్స్‌కు చెన్నై కార్పొరేషన్ అద్భుతమైన ఆఫర్ ఇదే




**హైదరాబాద్ పెన్ పవర్:**మార్చి నుంచి ఎండకాలం మొదలైంది. మార్చి నెలలో ఓ మోస్తారుగానే భానుడు ప్రతాపం చూపించినప్పటికీ.. ఏప్రిల్?లో మొదట్లోనే ఎండలు దంచికొడుతున్నాయి. ఈ నెలలో రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని ఇప్పటికే వాతావరణ శాఖ కూడా హెచ్చరించింది. భానుడి భగభగలకు జనం బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. మరీ ఈ ఎండా కాలంలో ఫుడ్ డెలివరీ బాయ్స్, ఈ కామర్స్ డెలివరీ బాయ్స్, ఓలా, ఊబర్, ర్యాపిడో డ్రైవర్ల పరిస్థితి ఎలా ఉండాలి. జీవనోపాధిలో భాగంగా లేచినప్పటీ నుంచి రోడ్ల మీదే తిరిగి వీరి కష్టాలు సమ్మర్?లో వర్ణాతీతం.సరే ఎండలకు భయపడి పని చేయడం మానేదామ్మా అంటే ఇఘు ్ల, ఫ్యామిలీ, పిల్లల పోషణ ఇవన్నీ గుర్తుకు వచ్చి ఎండలు మండిపోయిన సరే జాబ్ చేస్తూనే ఉంటారు. ఈ క్రమంలో డెలివరీ బాయ్స్?కు చెన్నై కార్పొరేషన్ మండే ఎండల్లో చల్లని కబురు చెప్పింది. సమ్మర్?లో డెలివరీ బాయ్స్ కష్టాలను దృష్టిలో పెట్టుకుని వారి కోసం నగరంలోని ప్రధాన రహదారులపై ఎయిర్ కండిషన్డ్ విశ్రాంతి ప్రాంతాలను నిర్మించాలని చెన్నై మెట్రోపాలిటన్ కార్పొరేషన్ యోచిస్తోంది. దుబాయ్?లో మాదిరిగా.. ఫుడ్, ఈ కామర్స్ డెలివరీ బాయ్స్ కోసం రోడ్లపై ఏసీ గదులను నిర్మించాలని ప్రణాళికలు రచిస్తోంది. దీనిపై చెన్నై మెట్రోపాలిటన్ కార్పొరేషన్ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ.. నగరంలోని అన్నానగర్, నుంగంబాక్కం, రాయపేట, మైలాపూర్, తింగార్ వంటి పరిసరాల్లో రెస్ట్ రూములు నిర్మిస్తామని తెలిపారు. చెన్నై కార్పొరేషన్ ఇంజనీర్లు టాయిలెట్లు, సీటింగ్, పార్కింగ్ స్థలాలతో సహా గిగ్ కార్మికుల అవసరాలపై దృష్టి సారించే డిజైన్‌పై పని చేస్తున్నారని పేర్కొన్నారు. కాగా, ఈ ఎయిర్ కండిషన్డ్ విశ్రాంతి ప్రాంతాలు గిగ్ కార్మికులకు ఎంతగానో ఉపయోగపడతాయి. మండి ఎండల్లో తిరిగి ఈ ఏసీ రూముల్లోకి వచ్చి కూల్ అవ్వొచ్చు. కార్మికులు తమ మొబైల్ ఫోన్‌లను ఛార్జ్ చేసుకోవడానికి, వాటిని భద్రపరుచుకోవడానికి కూడా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా.. నగరంలోని రద్దీ ప్రాంతాల్లో విశ్రాంతి ప్రాంతాల ఏర్పాటుకు స్థలం కనుగొనడం అధికారులకు సవాల్?గా మారింది.

# సీతమ్మ తల్లి అవతారం ముగించిన స్థలం ఇదే..!

హైదరాబాద్ పెన్ పవర్:శ్రీరామచంద్రుని ధర్మపత్ని సీతాదేవి.. ఈ విషయం అందరికి తెలిసిందే.. శ్రీరాముడు తండ్రి మాట ప్రకారం అడవులకు వెళ్లడం.. ఆ తరువాత మళ్లీ పట్టాభిషేకం జరగడం.. ఎవరో అన్న మాటలకు ..మళ్లీ సీతమ్మ తల్లిని అడవులను పంపించడం.. సీతాదేవి తన అవతారం చాలించినప్పుడు తన మాతృమూర్తి అయిన భూమాతలో ఐక్యం అయ్యింది అన్న విషయం అందరికీ తెలుసు...మరి అదెక్కడుంది? ప్రస్తుతం అక్కడ ఎలాంటి ఆనవాళ్లు ఉన్నాయి? ఆ ప్రాంత విశేషాలేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం... సీతమ్మ తల్లి తనువు చాలించిన ఆ పవిత్ర స్థలం ఎక్కడో కాదు .. అలహాబాద్ మరియు వారణాసిలను కలిపే రెండవ నంబరు జాతీయ రహదారికి సుమారు 4 కి. మీ. దూరంలో దక్షిణ దిక్కుగా ఉంటుంది. ఈ ప్రదేశాన్ని 'సీత సమాహిత్ స్థల్' అని 'సీత మారి' అని కూడా పిలుస్తారు. సీతా సమాహిత్ స్థల్ లో ఒకే ఒక గుడి ఉంది.. చూడటానికి స్మారకంలా ఉంటుంది. ఈ గుడి..స్మారకం ఉన్న ప్రదేశానికి సమీపంలోనే వాల్మీకి ఆశ్రమం ఉన్నది. ఈ ఆశ్రమంలోనే జానకి దేవి..



రెండోసారి అడవుల పాలైనప్పుడు నివాసము ఉండేది. ఆశ్రమానికి పక్కనే లవ కుశలకు జన్మనిచ్చిన స్థలం అయిన సీత వటవృక్షం కూడ ఉంటుంది.

ఇక స్మారకం విషయానికి వస్తే, అది ముచ్చటగా రెండు అంతస్థుల నిర్మాణం. పై అంతస్తులోని అద్దాల మంటపంలో అమ్మ వారి పాలరాతి విగ్రహం ఉంటుంది. అలాగే కింద భాగంలో జీవకళ ఉట్టిపడే విధంగా భూమిలోకి చేరుకుంటున్నట్టుగా చూపిస్తున్న అమ్మవారి ప్రతిమను చూస్తుంటే %ౌ%. ఎంతటి వారికైన బాధ కలిగించే విధంగా ఉంటుంది.

వెనక గోడల మీద ఆ సంఘటనలను చూపిస్తున్న సన్నివేశపు శిలా చిత్రం కనిపిస్తుంది. తమసా నది పరిసర ప్రాంతంలో ప్రశాంత వాతావరణంలో 90వ దశకంలో నిర్మించిన అందమైన స్మారక కట్టడం ఒకటుంది. ఈ స్మారక కట్టడం నిర్మాణం జరుగక ముందు ఇక్కడ అమ్మ వారి జుట్టుని తలపించేట్టుగా కేశ వాటిక ఉండేదని అక్కడి స్థానికులు చెబుతారు. అక్కడ మొలిచిన గడ్డిని పశువులు కూడా తినేవి కాదట. స్మారకాన్ని నిర్మించేటప్పుడు ..సీతా కేశ వాటికను పాడు చేయకుండ అలాగే ఉంచారు.. స్మారక వివరాల్లోకి వెళితే, దీన్ని స్వామి జితేంద్రానంద తీర్థులవారి ఆదేశం మేరకు ఇక్కడ నిర్మించారు. సన్యాసం స్వీకరించిన ఆయన ఋశికేష్ ఆశ్రమంలో కాలం గడుపుతుండగా, దేవి అనుగ్రహం మేరకు 900 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రదేశానికి కాలినడకన బయలుదేరి చేరుకున్నాడని పురాణాలు చెబుతున్నాయి.

అప్పుడు ఆయన ఈ స్థలంలో స్మారకం నిర్మించాలని పరితపించి దాతలందరినీ కలుస్తాడు. చివరికి ప్రకాశ్ పుంజ్ గారి సాయంతో కల నెరవేర్చుకుంటారు తీర్థుల వారు. ఆలయం పక్కనే జీవకళ ఉట్టిపడే విధంగా తీర్థులవారి సమాధి ఉన్నది.. ఇక్కడ సీతమ్మతో పాటు శివుని విగ్రహం, 20 అడుగుల కృత్రిమ రాతి పై నిర్మించిన 108 అడుగుల హనుమంతుడు కూడ ఉన్నాడు . ఈ రాతి నిర్మాణం కింద గుహలో చిన్న హనుమాన్ దేవాలయం ఉంటుంది.

# ఎండాకాలంలో ఔషధాల కుండ.. కొబ్బరి బోండా.. తాగితే ఆరోగ్యమే ఆరోగ్యం..!

హైదరాబాద్ పెన్ పవర్:ఎండలో బయటకు వెళ్లినప్పుడు శరీరంలో ఉన్న ఎలక్ట్రోలైట్స్ తగ్గుతాయి. అప్పుడు కొబ్బరి బోండా నీళ్లు తాగడం మంచిది. శీతల పానీయాల కంటే కొబ్బరి నీళ్లు తాగడం ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఏ కాలంలోనైనా కొబ్బరి నీళ్లు తాగవచ్చు. ఇందులో ఉండే ఖనిజాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి..



ఎండలో బయటకు వెళ్లినప్పుడు దాహం వేస్తే మొదటగా గుర్తొచ్చేది కొబ్బరి నీళ్లే. సహజ సిద్ధంగా ప్రకృతి నుంచి లభించే అమృతం ఇది. ఈ నీళ్లు శరీరాన్ని త్వరగా చల్ల బరుస్తాయి. వడదెబ్బ నుంచి కాపాడతాయి. కొబ్బరి నీళ్లలో ఉండే ప్రొటీన్లు, ఖనిజాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి.ఎండాకాలంలో చాలామంది భానుడి ప్రతాపాన్ని తట్టుకోవడానికి కొబ్బరి బోండాలు తాగుతుంటారు. అందుకే ఎండాకాలం రాగానే కొబ్బరి బోండాలకు డిమాండ్ అమాంతం పెరిగిపోతుంది. ప్రకృతిలో లభించే కల్తీ చేయలేని డ్రింక్ కావడంతో ఎక్కువమంది కొబ్బరినీళ్లకే ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే గతంతో పోలిస్తే ఈ సారి బోండాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పట్టణాల్లో అయితే ఒక్కో దుకాణంలో రోజుకు ఐదు వందల కొబ్బరి బోండాలు అమ్ముడుపోతున్నాయి. చిరు వ్యాపారులు కూడా రోజుకు రెండు వేల రూపాయలు సంపాదిస్తున్నాయి. దీనికి ఇంతగా డిమాండ్ ఉండడానికి కారణం ఇందులో అనేక పోషక విలువలు ఉండడమే. అంతేకాకుండా దీన్ని అనారోగ్యంగా ఉన్నప్పుడు తాగితే కావాల్సిన శక్తి వెంటనే వస్తుంది. ఎండలో బయటకు వెళ్లినప్పుడు తాగితే శరీరానికి కొత్త ఉత్తేజం వస్తుంది. అందుకే డాక్టర్లు కూడా కూల్ డ్రింక్?కు బదులుగా కొబ్బరి బోండాలు తాగాలని సూచిస్తుంటారు.

**పోషకాలు :** కొబ్బరి నీళ్లలో పొటాషియం, సోడియం, క్యాల్షియం, పాస్ఫరస్, ఐరన్, కాపర్, సల్ఫర్, క్లోరైడ్ పుష్కలంగా ఉంటాయి. ప్రొటీన్లు కూడా అధికంగానే ఉంటాయి. లేత కొబ్బరి నీళ్లలో ఆస్కార్బిక్ యాసిడ్, బి విటమిన్లు, విటమిన్– సి కూడా ఉంటాయి.

ఉపయోగాలు

కొబ్బరి నీళ్లలో ఎలక్ట్రోలైట్ పొటాషియం ఎక్కువగా ఉండడం వల్ల ఇది ఎండవల్ల శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్ ని అందిస్తుంది. పొటాషియం.. రక్తపోటు, గుండెపోటు వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది.

పొటాషియం, మెగ్నీషియం మూత్రపిండాల్లో రాళ్లు రాకుండా చేస్తాయి. తామర వంటి చర్మవ్యాధులు కూడా నయం అవుతాయి. ఆమ్ల ఫాస్ఫటేజ్, కాటలేజ్, డిహైడ్రోజినేజ్ ,డయాస్టేజ్, పెరాక్సిడేజ్, ఆర్ఎన్ ఏ పాలిమెరేజ్ లాంటి చాలా ఎంజైమ్? లు ఉంటాయి. ఇవి అరుగుదలకు, జీవక్రియకు తోడ్పడతాయి.

ఈ నీళ్లలో క్యాన్సర్?ను తగ్గించే కారకాలు... రక్త ప్రసరణకు ఉపయోగకరంగా ఉండే సైటోకైనిన్లు ఉంటాయి.

# మిషన్ భగీరథ నీళ్ళు - మురికి కాలువల పాలు

## పైప్ లైన్ లీకేజీలు - పట్టించుకోని అధికారులు

## అధికారుల నిర్లక్ష్యం - ఆగ్రహిస్తున్న ప్రజలు

హైదరాబాద్ పెన్ పవర్: :జిల్లా లోని బుగ్గారం మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదుట మిషన్ భగీరథ నీరంతా మురికి కాలువల పాలౌతోంది. గత కొన్ని నెలల నుండి పైపు లైన్ లీకేజీలతో నీరంతా రోడ్డు మీద పారుతూ మురికి కాలువల్లోకి చేరుతుంది. నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహిస్తున్నారు. గత కొన్ని నెలలుగా పలు చోట్ల ఇలాగే లీకేజీలయ్యి నీరంతా వృధా కావడం జరుగుతుందన్నారు. నీరంతా కలుషితం అయినా అధికారుల్లో ఎలాంటి చలనం రావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపు లైన్ లీకేజీలకు మరమ్మత్తులు చేపట్టి అత్యంత విలువైన నీటిని వృధా కాకుండా, కలుషితం కాకుండా కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గత 3-4 సంవత్సరాల నుండి సంభందిత ఆర్ డబ్ల్యు ఎస్ అధికారి వివేకానంద గౌడ్ (వివేక్) కు, మండల పంచాయతీ అధికారి అఫ్జల్ మియా కు, సంబంధిత కాంట్రాక్టర్ పందిరి తిరుపతి లకు ఎన్ని విజ్ఞాపనలు చేసినా ఫలితం శూన్యం అయిందని విడిసి ఆరోపణలు చేస్తోంది. అధికారుల నిర్లక్ష్యం వల్లనే మిషన్ భగీరథ నీరు మురికి కాలువల పాలు అవుతుందని గ్రామ అభివృద్ధి కమిటీ ఆరోపిస్తోంది. నీరు కలుషితం అయి ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారని, లీకేజీ ల వల్ల రోడ్లు బురద మయం అయ్యి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామ అభివృద్ధి కమిటీ ఆవేదన వ్యక్తం చేస్తోంది. వేసవి కాలంలో తీవ్ర నీటి కొరత సమయంలో కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి ఇలా నీటిని వృధా చేయడం దారుణం అని, ఇది వారి విధుల దుర్వినియోగానికి కూడా అద్దం పడుతోందని మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ చుక్క గంగారెడ్డి ఆరోపించారు. ఎన్ని ఫిర్యాదులు చేసినా, ఎన్ని విజ్ఞాపనలు చేసినా అధికారుల్లో, సంబంధిత కాంట్రాక్టర్ లో ఎలాంటి చలనం రాకపోవడం, దున్న పోతు మీద వర్షం పడ్డట్లుగా ఉందని ఆయన మండి పడ్డారు

# మంటల్లో కారు దగ్ధం.. ప్రయాణికులు క్షేమం

**హైదరాబాద్ పెన్ పవర్:**
నల్లజర్ల మండలం వీరవల్లి టోల్ ప్లాజా వద్ద సి ఆర్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డి రత్నం ప్రయాణించే కారులో షార్ట్ షార్కుట్ కారణం గా మంటలు చెలరేగాయి. వాహనాన్ని పక్కకు ఆపి ప్రయాణికులు ప్రాణాలు కాపాడుకున్నారు. కర్నూల్ నుంచి రాజమండ్రి కి డ్యూటీ నిమిత్తం వస్తుండగా ఘటన జరిగింది. టోల్ సిబ్బంది మంటలు అదుపు చేసినా ఫలితం దక్కలేదు. కారు మంటల్లో పూర్తి గా దగ్ధం అయింది.

# స్కూలు హెల్త్ సూపర్ వైజర్ దారుణ హత్య

**మహబూబాబాద్: పెన్ పవర్:**మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని భజన తండా శివారు లో టి. పార్థసారథి (42) అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డలి తో నరికి చంపారు. మృతుడు దంతాలపల్లి మండల కేంద్రం లోని మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ లో హెల్త్ సూపర్ వైజర్ పనిచేస్తున్నాడు. భద్రాచలం నుంచి దంతాలపల్లి లోని మహాత్మా జ్యోతిబాపులే గురుకుల పాఠశాలకు డ్యూటీకి వెళ్తుండగా ఘటన చోటు చేసుకుంది. పోలీసులు క్లూస్ టీం, డాగ్ స్కాడ్ తో విచారణ చేస్తున్నారు.

# కాలినడకన ద్వారకకు అనంత్ అంబానీ

**జామ్ నగర్: పెన్ పవర్:**రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ కొడుకు అనంత్ గుజరాత్లోని జామ్నగర్ నుంచి ద్వారకకు కాలినడకన వెళ్తున్నారు. ఈ రెండు నగరాల మధ్య దూరం 140 కిలోమీటర్లు. అనంత్ నిత్యం 20 కిలోమీటర్లు నడుస్తున్నట్లు తెలుస్తోంది. తన వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడొద్దనే ఉద్దేశంతో భారీ సెక్యూరిటీ మధ్య రాత్రివేళ నడక సాగిస్తున్నారు. ఏప్రిల్ 10న తన పుట్టినరోజు నాటికి అనంత ద్వారకకు చేరుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారు.

# హెచ్సీయూకు భారీగా చేరుకున్న బీజేవైఎం కార్యకర్తలు



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సీటికి బీజేవైఎం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఛలో హెచ్సీయూ విజయవంతమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీ భూములని అమ్మడాని వ్యతిరేకిస్తూ చలో హెచ్సీయూ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. యూనివర్సిటీ ప్రాంగణంలో బీజేవైఎం కార్యకర్తలపై పోలీసులు లాటిలతో జులుం చేయడం సిగ్గుచేటు, నాయకులను కార్యకర్తలను విచ్చలవిడిగా గుంజుతూ బల ప్రయోగం చేయడం జరిగింది. యూనివర్సిటీ భూములను కాపాడుకోవడం కోసం భారతీయ జనతా యువమోర్చా ఎన్ని ఉద్యమాలైన చేయడనికి సిద్ధమే.నని సెవెళ్ల మహేందర్ అన్నారు.

# కూటమి ప్రభుత్వం రాకతో ప్రతి పల్లెలోనూ అంబరాన్ని తాకిన పండుగ సంబరాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**కూటమి ప్రభుత్వం రాకతో ప్రజల సంబరాలు పల్లెల్లో అంబరాలంటాయి .మొన్న ఉగాది వేడుకలు ...నిన్న రంజాన్ పర్వదినం... నేడు ప్రభుత్వ ఆధ్వర్యంలో పేదలకు పింఛన్లు పంపిణీ కార్యక్రమంతో ప్రతి పల్లెలో ను పేద ప్రజల మోహాల్లో ఒక్కసారిగా పండుగ వాతావరణం నెలకొంది. మూడు రోజులు వరుస పండుగలతో జనం సంబరాల్లో మునిగి తడిసి ముద్దయ్యారు. ఏపీలోని జనం సాహూ చంద్రన్న అంటూ దీవెనలు అందిస్తున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడ మండలం యర్రవంక పల్లి లో నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో పశువుల తొట్టెల నిర్మాణ పనులకు వారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో ముందుకు నడుస్తోందని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి మోహాల్లో చిరునవ్వులు చిందించాలే ఉద్దేశ్యంతో పీ4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఒకవైపు ప్రజల సంక్షేమం తో పాటు గ్రామాలభివృద్ధి కూడా జరుగుతోందన్నారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో అవినీతి తప్పితే అభివృద్ధి చేసింది లేదన్నారు. కనీసం గుంతలు పడిన రోడ్లకు తట్టెడు మట్టి వేసిన పాపనా పోలేదన్నారు. గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రాష్ట్రంలో 4500 కోట్లతో 3వేల కిమి పైగా సిసీ రోడ్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు. అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 35000 వేల గోకుల షెడ్డుల నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈరోజు మూగ జీవాల దప్పిక తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నీటి తొట్టెల నిర్మాణం చేపట్టిందని ,ఇది ఎంతో బృహత్తరమైన కార్యక్రమం అని కొనియాడారు. వేసవిలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వానికి , ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో ఉపాధి హామీ పథకాన్ని అవినీతిమయంగా మార్చారని మండిపడ్డారు ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 10 పల్లెలో పండుగ వాతావరణం నెలకొనే విధంగా మూడు వేల కిలోమీటర్ల పైగా సిసి రోడ్ల నిర్మాణం తో పాటు గోకుల షెడ్ల నిర్మాణం నీటి తొట్టెల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మాజీ మంత్రి కోరారు. అనంతరం రెడ్డిపల్లి , నల్ల సింగయ్య గారి పల్లి ఎద్దుల వారి పల్లి తండా దొన్నికోట పులగంపల్లి పంచాయతీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం తో పాటు పశు నీటి తొట్టెల పనులకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు ఆయా గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్తలను మాజీ మంత్రి తో పాటు ఎమ్మెల్యే పరామర్శించి వారికి ధైర్యం నింపారు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో నల్లమాడ మండల ఎంపీడీవో ఆజాద్ శ్రీనివాస్ రెడ్డి ఎపిఓ సూర్యనారాయణ , స్థానిక సర్పంచులు భారతి భాయి , ప్రభాకర్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ శివశంకర్ టిడిపి సీనియర్ నాయకులు అన్నం లక్ష్మీనారాయణ , దొన్నికోట కేశవరెడ్డి ,ప్రసాద్ రెడ్డి , సలాం ఖాన్, మధు, వేణుగోపాల్, గడ్డం రమణారెడ్డి ,పవన్ , వెళ్ళమద్ది రమణ ,లక్ష్మన్న , బుట్టి నాగభూషణం, మణి, అరవింద్ ,రమణ , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమంత వాహనంపై పట్టాభి రాముడు



**హైదరాబాద్ పెన్ పవర్:**
తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజు మంగళవారం ఉదయం 8 గంటలకు స్వామివారు హనుమంత వాహనంపై అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. త్రేతాయుగంలో రామభక్తునిగా, భగవద్భక్తులలో అగ్రగణ్యుడుగా ప్రసిద్ధిగాంచిన వాడు హనుంతుడు. రాముడు భక్తాగ్రగణ్యుడైన హనుమకు ఆత్మతత్వాన్ని బోధించినట్లు ప్రాచీన వాఙ్మయం నుండి తెలుస్తోంది. హనుమంతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతిని ప్రసాదిస్తున్నాడు. శ్రీ వైష్ణవ సాంప్రదాయంలో హనుమద్వాహన సేవను సిరియ తిరువడిగా కీర్తిస్తారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర మూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, కొబ్బరినీళ్లు, చందనంలతో అభిషేకం చేశారు.

# హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఉఅఅ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం వాన్ గార్డ్ ప్రతినిధి బృందం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి–వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్ లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచవ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తుంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే



కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ప్లాన్ చేస్తోంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నామన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ టెక్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

# విద్యార్థులపైన,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేతను తీవ్రంగా ఖండిస్తున్నాం

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేతను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీ ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం ఉపాధ్యక్షుడు భక్తు విజయ్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భక్తు విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆశువులు బాసిన అమరవీరుల త్యాగాల ఫలమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అని తెలిపారు. తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతులు సాధించుకుంది, అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారని తెలిపారు. దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. యూనివర్సిటీ విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇదని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పదని తెలిపారు. ఈమధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం కానీ ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు. ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను విద్యార్థుల తరఫున పార్టీ తరఫున అడుగుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన రాజకీయం చేస్తున్నదని తెలిపారు. వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగిందని తెలిపారు. భారత దేశంలోని ఏ నగరంలో కూడా అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయని తెలిపారు. పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరియు దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే అని తెలిపారు. పశ్చిమ హైదరాబాదులో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని సెంట్రల్ యూనివర్సిటీ చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటుందని తెలిపారు. ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని విద్యార్థులు అడుగుతున్నారని తెలిపారు. ఈ 400 ఎకరాలను అమ్మే ముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావం పైన అధ్యయనం చేయాలని అడుగుతున్నారని తెలిపారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించిందని కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చిందని తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగిల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. ఈ భూములపై మొన్నీమధ్యే 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ. 30 వేల కోట్ల రూపాయలను సేకరించాలని ప్రయత్నం చేస్తుందని చెప్పారు. ఈ ప్రభుత్వం కి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండా పైన ఉన్నారు. ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. ఫార్మాసిటీ భూములతో పాటు మరో 30 వేల ఎకరాలు సేకరించి నూతన నగరం కడతామంటున్నారని తెలిపారు. ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని 45000 ఎకరాలు ప్రభుత్వానికి అందుబాటులో వచ్చే ఈ తరుణంలో 400 ఎకరాలపైన ఎందుకు ఇంత దారుణంగా దాష్టీకంగా వ్యవహరిస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అడ్డమొచ్చిన విద్యార్థులను, ఆడబిడ్డలను లాగి పడేసి దుస్తులను చించి మరీ దుశ్శాసనుడి మాదిరి వ్యవహరించిన ప్రభుత్వం తెగబడుతున్నదని తెలిపారు.

అక్కడ బుల్డోజర్లు చేస్తున్న కార్యక్రమాలు, అక్కడ ఉన్న వన్య ప్రాణులు అరుస్తున్న విజువల్స్ మీకు కనిపిస్తలేదా? అని ప్రశ్నించారు.

# ఎన్నికైన ప్రజాప్రతినిధులా? రియల్ ఎస్టేట్ ఏజెంట్లా?

**హైదరాబాద్ ఏప్రిల్ 1 పెన్ పవర్:** హెచ్ సియూ ఉద్రిక్తత పరిణామాలపై కెటిఆర్ స్పందించారు. అభివృద్ధి, ప్రభుత్వ భూమి అని సమర్థించుకుంటున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు చేశారు. పర్యావరణ పరిరక్షణ పేరిట పేదల ఇళ్లు కూల్చారని మండి పడ్డారు. అభివృద్ధి పేరుతో గిరిజన తండాలపైకి వెళ్లారని, జంతువుల ప్రాంతాలకు వెళ్లి సామూహిక హత్య చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. ప్రభుత్వమా? బుల్డోజర్ కంపెనీయా?అని కెటిఆర్ ప్రశ్నించారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులా? రియల్ ఎస్టేట్ ఏజెంట్లా? అని ధ్వజమెత్తారు. విధ్వంసం, ఖజానా నింపుకోవడమే కాంగ్రెస్ నాయకుల నినాదమా అని కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

హైదరాబాద్ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: హెచ్ సియూ ఉద్రిక్తత పరిణామాలపై కెటిఆర్ స్పందించారు. అభివృద్ధి, ప్రభుత్వ భూమి అని సమర్థించుకుంటున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు చేశారు. పర్యావరణ పరిరక్షణ పేరిట పేదల ఇళ్లు కూల్చారని మండి పడ్డారు. అభివృద్ధి పేరుతో గిరిజన తండాలపైకి వెళ్లారని, జంతువుల ప్రాంతాలకు వెళ్లి సామూహిక హత్య చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. ప్రభుత్వమా? బుల్డోజర్ కంపెనీయా?అని కెటిఆర్ ప్రశ్నించారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులా? రియల్ ఎస్టేట్ ఏజెంట్లా? అని ధ్వజమెత్తారు. విధ్వంసం, ఖజానా నింపుకోవడమే కాంగ్రెస్ నాయకుల నినాదమా అని కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కంచె గచ్చిబౌలిలోని భూములను వేలం వేయడం కుదరదు

**హైదరాబాద్ ఏప్రిల్ 1 పెన్ పవర్::** కంచె గచ్చిబౌలి భూములపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. కంచె గచ్చిబౌలిలోని భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. విషయం తెలిసి ప్రభుత్వం కోర్టు ధిక్కరణకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. హెచ్ సియు సందర్శనకు వెళ్తున్న బిజెపి నేతలను పోలీసులు అరెస్టు చేయడంతో బండి మీడియాతో మాట్లాడారు. కంచె గచ్చిబౌలిలోని భూములను వేలం వేయడం కుదరదన్నారు. కంచె గచ్చిబౌలి భూములపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ప్రభుత్వం వేలం వేయాలనున్నకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని స్పష్టం. బిఆర్ఎస్‌ను మించి కాంగ్రెస్ దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. గచ్చిబౌలి భూముల అమ్మకం నిర్ణయాల్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని బండి చురకలంటించారు. అంతకుమందు హెచ్‌సియు సందర్శనకు బయలుదేరిన బిజెపి నేతలను అరెస్టు చేశారు. హైదర్‌గూడ వద్ద ఎంఎల్ఎ క్వార్టర్స్ వద్ద బిజెపి ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలను అడ్డగించారు. హెచ్‌సియు సందర్శనకు అనుమతి లేదంటూ వారిని పోలీసులు అరెస్టు చేశారు.

## అప్పటి నుంచి ఇప్పటి వరకూ అవి ప్రభుత్వ భూములే

**హైదరాబాద్ ఏప్రిల్ 1 పెన్ పవర్: :** కంచె గచ్చిబౌలిలోని భూముల విషయంలో పెద్ద ఎత్తున రభస జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ భూములను పరిరక్షించాలంటూ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. ఈ ఆందోళనకు ప్రతిపక్ష పార్టీల నుంచి మద్దతు లభిస్తుంటే.. ప్రభుత్వం మాత్రం ఆ భూములు తమవేనని అంటోంది. తాజాగా ఈ భూముల విషయంపై టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ స్పందించారు. హెచ్‌సియు భూములకు బదులు ఎప్పుడో ప్రభుత్వ భూములను ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ అవి ప్రభుత్వ భూములే అని పేర్కొన్నారు. హెచ్‌సియు భూములను ప్రభుత్వం లాక్కొవట్లేదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకూ కోర్టులో కేసు నడుస్తున్నందు వల్ల భూములను స్వాధీనం చేసుకోలేదని.. కోర్టు కేసు అయిపోయింది కాబట్టి ఇప్పుడు భూములను స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలిపారు.

# బొగ్గు ఉత్పత్తి, వెల్లడించిన ఆర్.జి-3 జి.యం




**హైదరాబాద్ పెన్ పవర్:** 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం-3 ఏరియా సాధించిన బొగ్గు ఉత్పత్తి,రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 -25 ఆర్థిక సంవత్సరానికి రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 62.50 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 65.11 లక్షల టన్నులు అనగా 104 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 500.90 క్యూబిక్ మీటర్ల ఓ.బి (మట్టి) వెలికితీత లక్ష్యానికి గాను 78 శాతం అనగా 389.52 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికి తీయడం జరిగిందన్నారు. అలాగే 2024 -25 ఆర్థిక సంవత్సరంలో 78.11 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందన్నారు. మార్చి నెలకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 6.08 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 9.54 లక్షల టన్నులు అనగా 157 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 40.80 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి) వెలికితీత లక్ష్యానికి గాను, 39.40 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 97 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 7.75 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారీగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ మార్చి నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.79 లక్షల టన్నులు అనగా 177 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.80 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.75 లక్షల టన్నులు అనగా 134 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. ఇందుకు కృషి చేసిన అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘ నాయకులకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలన్నారు. రామగుండం-3 ఏరియాకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన వారందరికీ అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# నాగార్జునసాగర్ లో సన్నబియ్యం పంపిణీ

## పాల్గొన్న ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** నల్లగొండ జిల్లా పరిధిలోని నాగార్జునసాగర్ నియోజకవర్గంలో.. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ లో భాగంగా హాలియాలోని అంగడిబజార్ రేషన్ షాపులో రేషన్ కార్డు లబ్ధిదారులకు ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ కార్డు దారులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రేపాలలో లో సన్నబియ్యం పంపిణీ

## కాంగ్రెస్ వర్గాల ఘర్షణ

**సూర్యాపేట:** పెన్ పవర్:మునగాల మండలం, రేపాల లో.. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇరువర్గాల ఘర్షణ జరిగింది. పాత కాంగ్రెస్.. కొత్త కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ చేలరేగింది. కొబ్బరికాయ కొట్టి సన్నబియ్యం ప్రారంభించే విషయంలో ముందు మేమంటే మేమంటూ ఫోటోలు దిగే క్రమంలో ఘర్షణ జరిగింది. న్న బియ్యం పంపిణీ కార్యక్రమనికే ఘర్షణలు జరిగితే పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగుతాయోనని గ్రామస్తుల ఆందోళన.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్:** పెన్ పవర్: నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కరీంనగర్ నియోజకవర్గానికి చెందిన 136 మంది లబ్ధిదారులకు సుమారు 33 లక్షల 29,500 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట నగర బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరి శంకర్, కొత్తపెల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు, బి ఆర్ఎస్ పార్టీ కరీంనగర్, కొత్తపెల్లి మండల శాఖ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కాసారపు శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు తోట రాములు,కంసాల శ్రీనివాస్, దుర్శెడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, నాయకులు పండుగ నర్సయ్య, నయీమ్, ప్రశాంత్ రెడ్డి, గంగాధర చందు, జెల్లోజి శ్రీనివాస్,పలువురు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్ లో ఘోర ప్రమాదం

**గాంధీనగర్, ఏప్రిల్ 1, పెన్ పవర్:** గుజరాత్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బాణసంచా తయారీ కేంద్రంలో ఒక్కసారిగా భారీ పేలుడు జరిగింది. ఈ ప్రమాదంలో బాణసంచా పేలడంతో ఆ తయారీ కేంద్రం స్లాబ్ కూలిపోయింది. దీంతో దాని కింద పనిచేస్తున్న కార్మికులు కొందరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఇంకొందరు భవనం కూలిన శిథిలాల కింద చిక్కుకున్నారు. మంగళవారం ఉదయం ఈ ప్రమాదం జరగ్గా.. సమాచారం అందుకున్న ఎన్‌డీఆర్ఎఫ్, పోలీసులు, స్థానిక అధికారుల బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడినవారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

# తెలంగాణలోఅప్రకటిత ఎమెర్జెన్సీ ఏంటీ

**హైదరాబాద్ పెన్ పవర్:**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటి వద్ద భారీగా పోలీసుల్ని మోహరించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల్లో జరుగుతున్న విధ్వంసానికి వ్యతిరేకంగా, యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళనలకు మద్దతుగా వెళ్తారేమోనని పోలీసులు కేటీఆర్ ఇంటికి చేరుకున్నారని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. ప్రజా హక్కులను హరిస్తూ, గళాన్ని వినిపించకుండా సైతం కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదని కేటీఆర్ అన్నారు. అక్కడ ఎలాంటి సమస్య లేకపోతే ఎందుకు ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి వస్తే.. ఆ సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయనకు రక్షణ కల్పించినట్లు కేటీఆర్ గుర్తుచేసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో నెలలో ఒకసారి కాదు రెండుసార్లు ఊఅజ కి రాహుల్ గాంధీ వచ్చారు, అక్కడ ఆయనకు అన్ని రకాల భద్రత, రక్షణ కల్పించామని తెలిపారు. యూనివర్సిటీ విద్యార్థి రోహిత్ వేములకు న్యాయం చేయాలని కోరుతూ విద్యార్థులతో కలిసి రాహుల్ గాంధీ నిరసన వ్యక్తం చేశారు. ఆందోళన సైతం చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. మరి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దగ్గరకు ప్రతిపక్ష నేతలను ఎందుకు అనుమతించడం లేదు. మమ్మల్ని బయటకు వెళ్లకుండా, హెచ్‌సీయూకు చేరకుండా అడ్డుకోవడానికి పోలీసులను మోహరించారు !! రాహుల్ గాంధీ గారు ఈ కపటత్వం ఎందుకు? నాటకాలు అవసరామ.. మీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రపంచానికి ఏ విషయాన్ని దాచడానికి ప్రయత్నిస్తోంది? అని కాంగ్రెస్ అగ్రనేతను కేటీఆర్ ప్రశ్నించారు.

తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు

హైడ్రా, మూసీ పేరుతో ప్రజల ఇండ్లు - హెచ్‌సీయూలో పక్షుల గూళ్లు ఇలా ఏదీ కాంగ్రెస్ ప్రభుత్వం వదలలేదు. నోరున్న జనంపైకి బుల్డోజర్ - నోరు లేని మూగజీవాల మీదకు బుల్డోజర్ దూసుకొస్తున్నాయి. మూసీలో, హైడ్రాలో మూటల వేట - ఆఖరికి హెచ్‌సీయూలోనూ కాసుల వేట మొదలుపెట్టారు. పంటలు ఎండుతున్నాయి నీళ్లు లేవంటూ రైతుల గోస పడుతుంటే.. ఇక్కడ అర్ధరాత్రి బుల్డోజర్ దెబ్బలకు వన్యప్రాణాల హాహాకారాలు చేస్తున్నాయి. చదువులు చెప్పే చోట విధ్వంసం దారుణం. విలువగల భూములపై వికృత క్రీడ ప్రజలను పాలించే నాయకుడివా భూములు చెరబట్టే రియల్ ఎస్టేట్ బ్రోకర్‌వా? అప్పుడు ఫుట్‌బాల్‌తో నీకు ఆటవిడుపు, ఇప్పుడు మూగజీవాల ప్రాణాలతో, భావిభారత భవిష్యత్ విద్యార్థులతో ఆటలా? అని ప్రశ్నించారు. ఇది ప్రజాపాలన కాదు ప్రజలను హింసించే పాలన ఇది అప్రకటిత ఎమర్జెన్సీ అమలులో ఉన్న ఇందిరమ్మ రాజ్యం జాగో తెలంగాణ జాగో! అని కేటీఆర్ ట్వీట్ చేశారు.